## 5న స్వీడన్, 12న జర్మన్ కోర్సుల్లో తుదివిడత కౌన్సెలింగ్

**హైదరాబాద్ సిటీ, జూలై 31(ఆంధ్రజ్యోతి):** జేఎన్‌టీయూ నిర్వహిస్తున్న ఎంఓయూ కోర్సుల్లో ఆగస్టు 5న స్వీడన్, 12వ తేదీన జర్మన్ కోర్సులకు తుదివిడత కౌన్సెలింగ్ ప్రక్రియను చేపట్టాలని నిర్ణయించినట్లు డైరెక్టర్ బాలునాయక్ తెలిపారు. స్వీడన్‌లోని బ్లెకింగ్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ (బీటీహెచ్)లో కంప్యూటర్ సైన్స్ 2, ఎలక్ట్రానిక్స్ అండ్ కమ్యూనికేషన్‌లో 15సీట్ల భర్తీకి ఆగస్టు 5న, జర్మనీలోని రౌట్లింగన్ యూనివర్సిటీలో మూడు కోర్సుల సీట్లకు 12వ తేదీన కౌన్సెలింగ్ నిర్వహిస్తున్నట్లు తెలిపారు.